# కన్నీరు నిండిన పన్నీరు బుడ్డి



ఆ సాయంత్రం నేను ఆఫీసునుంచీ వచ్చే సరికి ఇంట్లో బుజ్జిగాణ్ణి ఎత్తుకొని కనిపిం చారు మామగారు. కులాసాకబుర్లు అయ్యాక

"మా చిన్నమ్మాయి పెళ్ళి తలపెట్టుకున్నాం బాబూ ముహూర్తానికి ఎక్కువ వ్యవధిలేదు. వర్షాలు. శ్రావణంలో కాకుండా కార్తీకంలో చేద్దా

## అన్నపూర్ణ

మని మేమనుకున్నా అవతల వాళ్ళ తొందరను బట్టి సరే అనక తప్పలేదు. మీ అత్తగారు వంటరిది. పెద్దమ్మాయిని కూడా తీసుకువెళ్తే దానికి చేదోడు వాదోడుగా వుంటుంది. ఈ రాత్రిబండికే మీనాని తీసుకువెళ్దామనుకుంటు న్నాను బాబూ " అంటూ అసలు విషయం బయటపెట్టారు. మరోవిధంగా మాట్లాడటానికి అది సమయం కాదని "సరే, అలాగే కానీయండి మామగారూ" అననేశాను నన్ను కూడా పెళ్ళికి నాలుగురోజులు ముందస్తుగా రమ్మని మరీమరీ చెప్పి రాత్రిబండికే కూతుర్ని తీసుకువెళ్ళారాయన.

మీనాకి యిలా అనుకోకుండా ప్రయాణం తగలటం నాకు ఓ విధంగా సంతోషంగానే వుంది.. కారణం ఈ మధ్యే ఓ పత్రికవాళ్ళు పోటీ నిర్వహిస్తున్నట్లు ప్రకటించటం, సామాన్య రచయితగా నేనూ ఓ మంచి కథ రాసి ఆ పోటీలో పాల్గొనాలని నిర్ణయించేసు కోవటం జరిగింది.

"మాటకు ప్రాణము, సత్యము, చీటికి ప్రాణంబు వ్రాలు " అన్నట్టు వాటికి అవి ఎంత ముఖ్యమో కథకూ వస్తువనేది అంత ముఖ్యం. దానికోసం తెగతిప్పలుపడిపోతు న్నానీ మధ్య!

చిన్నప్పుడు వస ఎక్కువ పోసినట్లున్నారు మీనాకు — ప్రొద్దస్తమానూ కబుర్లతో నా మూడ్సన్నిటినీ చెదరగొట్టేస్తుంది పైగా మా బుజ్జిగాడొకడు. సంగీత విద్వాంసుడిలా నిరంతర రాగాలాపనలో వుంటాడు.

అసలు మీనా పుట్టింటికి వెళ్ళిన సందర్భాలలోనే నేను కొన్ని ఘనకార్యాలు సాధించిన మాట నిజం. ఆమె తన అన్నయ్య పెళ్ళికి వెళ్లినప్పుడు నేను తీరుబాటుగా కూర్చొని రాసిన నవల 'అందలం మీద అమ్మాయి' అచ్చుభాగ్యానికి నోచుకొని పదుగురిని విశేషంగా ఆకర్షించింది కూడా. తర్వాత అచ్చయిన నా రెండోనవల 'పిరికివాడి ప్రణయం' రాసిందీ మీనాక్షి నా దగ్గిర లేనప్పుడే. అప్పుడామె పురిటికని పుట్టింట్లో వుంది . ఇపుడు నేను పోటీకి సంబంధించి ఓ మాంచి కథ రాయాలనుకుంటూండగానే మా మరదలి పెళ్ళి నిర్ణయమవటం నాకు అనుకోని అదృష్టంగా తోచింది.

ఎంతైనా మీనాలేని లోటు లోటే... నేను ఎన్నిసార్లు కాఫీ త్రాగేదీ, ఎప్పుడు తిండి తినేది ఆమెకు తెలుసు. సమయం కనిపెట్టి నేను అడక్కుండానే అన్నీ అమర్చిపెట్టేది ఇక ఆమె తిరిగి వచ్చేవరకు ఆహారపానీయాల విషయంలో నాకు అవస్తలు తప్పవు.

ఆదివారమేకదా అని ఆలస్యంగా నిద్ర లేవటం జరిగింది మర్నాడు.

నిత్యకృత్యాలు తీర్చుకోవటానికని బయటికి వచ్చేసరికి బావిపళ్ళెంలో ముగ్గురు ఆడంగులు ముచ్చటలాడకొంటూ గుడ్డలు నుసుముకుంటున్నారు. ఆలస్యంగా లేవటం ఎంత పొరబాటైందో అప్పుడే తెలిసివచ్చింది ఉదయం ఏడుగంటలలోపే ఏ మగాడు బావిదగ్గిర స్నానం చేసినా ఆ టయం దాటిందంటే ఒకరొకరే ఆడవాళ్ళు పోగయిపోతారక్కడ.

ఆశ్రమంలా అవరణలో చుట్టూ ఇళ్ళు వున్నాయి. కేవలం అద్దెలకోసమే అన్నట్లు చతురస్రాకారంలో నాలాగు లోగిళ్ళు కట్టాడు అత్యాశాపరుడైన మా యింటి యజమాని. అందరికీ ఉమ్మడి ఆస్తిగా నాలుగు ఇళ్ళ మధ్యన ఆ బావి. బిజీ సెంటర్‌లా ఎప్పుడూ యెవరో ఒకరు చేదవేసి తీస్తూనేవుంటారు.

మీనా వుంటే నేను ఎప్పుడు లేచినా వాటర్ సమస్య వుండేది కాదు ఇప్పుడు బావిదగ్గి రేమో ఆడవాళ్లున్నారు. వాళ్ళముందుకు వెళ్ళేది ఎలా? వెళ్ళకపోతే నా స్నానమెలా? ఇంట్లోంచి బయటపడటమెలా?

దిక్కుతోచక లోపలకి వచ్చి కుర్చీలో కూలబడ్డాను.

నా దీనావస్థను గమనించినట్లుంది. "ఇవిగోండి నీళ్ళు స్నానం కానివ్వండి" అంటూ అమృత వాళ్ళ బాల్చీలో నీళ్ళు తెచ్చి మా గుమ్మంలో పెట్టింది.

అమృతది నిజంగా అమృత హృదయమే అనిపించింది. అయినా పైకి, "అరె, మీకెందుకండీ శ్రమ? నేనే ఏదో తిప్పలు పడేవాణ్ణి కదా?" అనన్నాను.

యిందులో శ్రమ ఏముందిలెండి . అయినా మీరు ఆ బావిదగ్గిర కూర్చున్నవాళ్ళతో పెట్టుకొంటే ప్రొద్దుగూకుతుంది" అంటూ నవ్వింది.

నవ్వినప్పుడే చూడాలి అమృత అందాన్ని. గులాబీల్లాంటి పెదవులు విచ్చుకొని ముత్యాల్లాంటి పలువరుస బయటపడుతుంది.

మా ప్రక్కవాటాలో వుండే రంగనాధం చెల్లెలే అమృత ఏదో కొద్దిగా చదువుకొంది. తల్లిదండ్రిలేరు చాలీ చాలని జీతంలో చెల్లెలి పెళ్ళి చేయలేకపోతున్నాడు రంగనాధం.

"సరె ముందు స్నానం కానీయండి" అని తిరిగి తనే చెప్పి వెళ్ళింది అమృత.

ఆలాగే కానిచ్చి డ్రస్సయ్యాను.

"బాల్చీ ఇవ్వండి . కావాలి" తిరిగి వచ్చి నావైపు అదోమారి చూస్తూ అడిగింది.

అమృతకు మీనాకు తగని స్నేహం నేను ఆఫీసుకు వెళ్ళి తిరిగి వచ్చేవరకు మీనాను అంటిపెట్టుకొనే వుంటుంది అమృత. నేను ఉన్నప్పుడూ విడియవడక వచ్చి లోపల కూర్చొని ఏదో ఒకటి మాట్లాడుతూనే వుంటుంది. మధ్యమధ్య నా వైపు అదోమాదిరి చూస్తూంటుంది.

అవి ఏ మగవాడూ తట్టుకోలేని చూపులు.

ఉప్పుకారం తినే మామూలు వ్యక్తిగా ఆమె ఆర్తిచూపులకు ఆవేశపడతాను. మంచి చెడు విచక్షణా జ్ఞానంవున్న ఓ చిన్నరచయితగా ఆ చూపుల వెనక ద్యోతకమయ్యే ఆశలు ఆకాంక్షలను అర్థంచేసుకొని జాలిపడతాను.

నిజంగా ఇది ఆదర్శాల లోకం, ఆడంబరాల లోకం. ఎదటివాణ్ణి పరుగులు తీయమనడమే కాని తాను ముందుకు ఒక్క అడుగు కూడు వేసేదిలేదు. అందుకే అందాలరాసి అమృత పెళ్ళి ఓ పెద్ద సమస్య అయిపోయింది వాళ్ళ వాళ్ళకు.

"ఇదుగోండి" అంటూ బాల్చీ అక్కడపెట్టి నా ముఖం ప్రక్కకు తిప్పేసుకున్నాను.

అమృత ఏదో పెద్ద పొరపాటు చేసినట్లు ఫీలవుతూ వెళ్ళటం నిలువుటద్దంలో స్పష్టంగా కనిపించింది.

# జోల

కలవారి కోడలు కలికి మీనాక్షి
కథ రాయుచున్నది కలము చేపట్టి
అప్పుడే వచ్చాడు ఆమె పెద్దన్న
కాళ్ళకు నీళ్ళిచ్చి కన్నీళ్లు నింపె.
"ఏడవకు చెల్లెలా! ఏడవకు, ఏడవకు,
ఎవ్వరేమన్నారు? ఎవరు తిట్టారమ్మ!"
"కథలు నవలలు రాయ కాలమే చాలక
రాత్రనక పగలనక నే చచ్చుచుంటి;
వంట చెయ్యాలంటు అత్తయ్య పోరు,
వడ్డించ రమ్మంటు అటు మామగారు,
నీళ్లోసి తలదువ్వమని పిల్లవాళ్ళు—
నేను భరియించలే నన్న ఈ నరకం!"
"ఏడవకు చెల్లెలా, ఏడవకు, ఏడవకు,
ఏడిస్తె నీ కనుల ప్లాటులే రాలేను!
బావగారికి నీదు బాధలను చెప్పేవా?
నీ కథలు చదివేసి నిను చేసుకున్నారు"
"చెప్పేను, చెప్పినా పెడచెవిని పెట్టేరు
పాఠకుల జోకొట్టి నిద్రపుచ్చేందుకు
నీలాంటి ఆడోళ్ళు చాలమందున్నారు
ఏడ్చే పాపాయికి జోలొకటి పాడంటూ
ఎకసెక్కమాడేరు, ఎగతాళి చేసేరు
నేను భరియించలే నన్న ఈ నరకం!"

(గమనిక: ఇది ఎవరినీ ప్రత్యేకించి కించ పరచే ఉద్దేశ్యంతో రాయలేదు. వ్యంగ్యంకోసం రాసినది.

—రచయిత)

—ఎస్. ఎన్. నాయకర్

"అప్పుడే బాల్చీ తెచ్చేశావ్, ఆయన స్నానం చేశారా?" అమృత వదినగారు గాములు అడుగుతోంది.

"చేశారు వదినా" సన్నగా సమాధానం చెప్పి ఊరుకుంది అమృత.. మరి మాటలు వినిపించలేదు.

ఎంత పేదరికంలో మగ్గుతున్నా రంగనాథం ఇంట్లోంచి మాట బయటికిరాదు. అసలు వాళ్ళు ఒకళ్ళనొకళ్ళు మాట అనుకున్నట్లు నేను వినలేదు ఇంతవరకు.

తర్వాత తలుపుకు తాళం బిగించి బయలు దేరాను. హోటల్లో కాఫీ టిఫిన్లు ముగించి ఓ స్నేహితుడు కనిపిస్తే అతడితో కాసేపు కాలక్షేపం చేసి తిరిగి యింటికి వచ్చేశాను.

కాలం వృధాచెయ్యటం ఇష్టంలేక క్లిప్ ప్యాడ్ అందుకొని కుర్చీలో కూర్చున్నాను ఏదో రాద్దామని.

ఓ గంట గడిచిపోయింది. ఈ వ్యవధిలో కాగితాలమీద శ్రీకారం మాత్రమే చుట్టగలిగాను.

ఆ తర్వాత అనుకోకుండా ఓ ఐడియా వచ్చింది. మొదలుపెట్టి ఓ పేరా పూర్తిచేశాను. ఎత్తుగడ బాగుందనిపించింది నా మట్టుకు నాకే. ఈ కథకు ఏదో ఒక బహుమతి రావచ్చున్న ధైర్యం కూడా కలగటం మొదలుపెట్టింది ఆ వెంట.

ఏదో విధంగా కథను ఈవేళే పూర్తిచేసి ఫెయిర్ కూడా తయారుచేయాలని తిరిగి రాయటం ఆరంభించాను.

అంతలో అమృత వచ్చి మా మొత్తలో నిలబడటం కనిపించటంతో కలం ఆగి పోయింది.

"నేను వచ్చి మిమ్మల్ని 'డిస్టర్బ్' చేసినట్లున్నాను?" అంది నొచ్చుకున్నట్లు.

"అలాంటిదేం లేదులే తిరిగే కాలు, తిట్టే నోరు ఊరుకోనట్లే-రాసేవాడి చెయ్యి కూడా అంతే" అన్నాను పైకి జోక్‌గా-లోలోపల మాత్రం నా పోటీకథకు ఆదిలోనే హంసపాదా అని బాధగా వుంది.

నా జోక్‌కు సన్నగా నవ్వి, "మళ్ళీ ఏదో కొత్తకథ రాస్తున్నారల్లే వుందే?" అంది.

నేను రచనలు చేస్తానని అమృతకు తెలుసు. నా అభిమాన పాఠకులలో ఆమె కూడా ఒకతె.

అందమైన అమృత అడిగేసరికి అబద్ధం చెప్ప బుద్ధికాక "అవును అమృతా పోటీకి కథ పంపాలనుకుంటున్నాను" అని చెప్పాను.

"ఓ! అయితే తప్పకుండా ఫస్ట్ ప్రైజ్ మీకే వస్తుంది రాయండి " అని తాను వచ్చిన పనేమిటో చెప్పకుండానే వెళ్ళిపోయింది అమృత.

* * *

బయట జనం హడావిడి, ఏడుపులు పెడ బొబ్బలు వినిపించి ఉలిక్కిపడిలేచాను. నేను లేచేసరికి నా దుప్పటిమీంచీ ఏదో రాయి టక్కున క్రింద పడ్డట్లై-ఏమిటా అని చూశాను.

ఆ రాతికి ఓ కాగితం చుట్టబడివుంది ఎవరు రాశారా అని ఆత్రంగా దాన్ని విప్పాను.

"రామకృష్ణగార్కి,

నా అభిమాన రచయిత కావడంవల్లనేనేమో మీరంటే నాకు అదోరకమైన యిది దాన్నే ఆకర్షణ అనుకోవచ్చు. ప్రేమ అనుకోవచ్చు. లేదా గౌరవం అనుకోవచ్చు అందుకే అందర్నీ విడిచి మీ ఒక్కరికే నా ఆఖరిమాట చెప్పుకుంటున్నాను.

మీరు తెల్లవారి లేచేసరికి ఓ దుర్వార్త వింటారు. అదే . పక్కవాటా కాపురస్తుడు రంగనాథం చెల్లెలు అమృత బలవంతానా చని పోయింది అని, దీనిమీద రకరకాల వ్యాఖ్యా నాలు ఆ పిల్లకు ఏం తెగులు వచ్చింది, పెళ్ళవటం కొంచెం ఆలస్యం అయితే మాత్రం?——అన్న వదినలు పల్లెత్తు మాటనరు. ఎంతో అపురూపంగా చూసుకుంటారు కద—— మరి ఏం పోయేకాలం వచ్చిందనీ అర్ధంతరంగా చచ్చిందలా? —— ఇలా వుంటయ్ అందరి మాటలూ. దగ్గిర దగ్గిర మీ అభిప్రాయాలూ ఆలాగే వుండొచ్చు.


కానీ, ఎవరెలా భావించుకున్నా నా అభిమాన పాత్రులు మీరు మాత్రం నన్ను అపార్థం చేసుకోకూడదు....అయినా మీకు తప్ప మరెవ రికి చెప్పుకుంటాను నా గుండె మంటల్ని?

మాది సంస్కారవంతుల కుటుంబం. ఆ 'సంస్కారం' అన్న అందమైన మాట వెనక

దాగివున్న మేకవన్నె పులులు మా అన్న వదినలు. మా యింట్లో పల్లెత్తు మాటకూడా బయటికి రాదు. ఒక్క పొరపొచ్చమూ మా కుటుంబ సభ్యులమధ్య ఉండదన్నది చుట్టు పక్కల అందరి అభిప్రాయం ... నిజానికి మా యింట్లో వాళ్ళమధ్యవున్న వ్యత్యాసాలు మరేయింట్లోనూ కనపడవు. ఆశ్చర్య పోతున్నారా! మా తండ్రి తాతాలకాలం నుంచీ కూడా రివాజుగా వస్తున్నదిదే. ఇంట్లో గొంతులు పిసుక్కొని చంపుకొంటున్నా మాట బయటికి రాకపోవటం మా కుటుంబ సభ్యుల ప్రత్యేకత.

మా అమ్మ నాన్న బ్రతికినంతకాలం నేను హాయిగానే వున్నాను. వాళ్ళు ఒకరి తర్వాత ఒకరు గతించటంతో నా కష్టజీవితం ఆరంభమైంది.

తనకు పిల్లాజల్లాలేరు. నేను ఒక్కగానొక్క చెల్లెల్ని. అంతోయింతో బాగానే సంపాదిస్తున్నాడు. స్థోమత్తు వుండి కూడా నన్ను చదివించటానికి ఇష్టపడకపోయాడు అన్నయ్య. కారణం-ఆడపిల్ల బయటి గడప తొక్కితే ఎన్నో అనర్థాలు వస్తయ్యట! ... కొంతవరకునైనా చదువుకొంటే భవిష్యత్తులో నా కాళ్ళమీద నేను నిలబడగలుగుతాను. వేలకువేలు పోసి (కట్నం) పెళ్లిచేసే బాధ్యత తప్పుతుంది అన్నయ్యకు. ఇలా ఆలోచించి చదువును గురించి పట్టుబట్టాను. పర్యవసానం-ఒకనాడు రాత్రి ఓ సీసా తెచ్చి నాకు చూపించాడు అన్నయ్య. అది విషమన్నాడు. నీకు చదువు కావాలో అన్నయ్య కావాలో తేల్చుకోమన్నాడు. 'మీతోపాటే నేనూనంటీ' అంటూ అతడికి వంత పాట పాడింది వదిన నా కారణంగా ఇద్దరు నిండుప్రాణాలు తీసుకోవటం నాకు యిష్టంలేక



200 GMS, 1/2 KG, 1 KG సైజులలో లభించును!
చెల్లమాంబ కోకోనట్ ప్రొడక్ట్స్ తయారి, నాగుల్లంక-533249 (ఆంధ్ర)

పోయింది. నిర్ణయాన్ని మార్చుకున్నానని అప్పుడే చెప్పేశాను ఈ విషయం బయట ఎవరికీ తెలియదు. 'కాలేజీలో చేరతానన్నావ్? ఏమైంది అమృతా?' అని పరిచయస్థులడిగిడే 'అన్నయ్య వదిన చదువుకోమనే అన్నారు. కానీ నాకే యిష్టంలేదు' అని అబద్ధం చెప్పాను.

మా అన్నయ్య వదినల మనఃప్రవృత్తి తెలియచెప్పటంకోసం పైసంగతి ఉదహరించాను . అలా ప్రతి చిన్న సంఘటను గురించీ చెప్పి మిమ్మల్ని విసిగించలేను.

ఇక మీరు పక్కవాటాలోకి వచ్చిన తర్వాత నాకెంతో ఆనందమనిపించింది. మీనాక్షి అక్కయ్యగారి కలుపుగోలుతనం, మీ మంచితనం నన్నెంతగానో ఆకర్షించాయి. పైగా మీరు రచయిత. మంచి కాలక్షేపం అనుకున్నాను.

మీ యింటికి వచ్చి కాస్సేపు తీరుబడిగా కూర్చున్న మొదటిరోజు 'సిగ్గు ఎగ్గు లేకుండా ఏమిటీ పెత్తనాలు? అవతల మగతనున్నాడు. అక్కడ ఇక ఇకలు పక పకలూనా? మా పరువేం నిలిపేట్లు లేవు. నువ్వు పొత్తిగా తెగించిపోతున్నావ్' అంటూ నెత్తిన ఓ మొట్టికాయ వేసింది వదిన. రాత్రికి వచ్చి తిట్టరాని తిట్లు తిట్టాడు అన్నయ్య వదిన మాటలమీద.


నేను చేసిన నేరమేమిటి? ప్రక్క వాటాలో కాసేపు కులాసాగా కబుర్లు చెప్పుకొని, సంతోషంగా కాలం గడిపి వచ్చినంత మాత్రానికే వీళ్ళ పరువుకు భంగం కలుగుతుందా?—ఆడపిల్లనై పుట్టినంత మాత్రాన ఒకరింటికి వెళ్ళే హక్కు, ఎదటివారితో మాట్లాడే స్వేచ్ఛ పోగుట్టుకున్నట్లేనా? వీల్లేదు వాళ్ళెన్ని తిట్టినా, కొట్టినా ఆత్మను పూర్తిగా చంపుకొని బ్రతకలేను. నా మనసు ఆవేళే ప్రప్రథమంగా ఎదురు తిరిగింది.


ఆ మర్నాడు అవేమీ పట్టించుకోనట్లే మీ యింటికి వచ్చాను మరల. అక్కయ్యగారితో పాటే మీతోనూ మాట్లాడటం ఎక్కువచేశాను. ఇందువల్ల వాళ్ళకు కక్ష ఎక్కువై నాకు శిక్ష పెరిగింది. దెబ్బలు కొట్టటంతోపాటు తిండి పెట్టటం కూడా మానివేశారు.

అక్కయ్యగారికంటే మీరంటే నాకు ఎక్కువ ఇష్టం. కారణం మీరు ఓ అభ్యుదయ రచయిత. అందమైనవారు. భార్యను పల్లెత్తు మాట అనకుండా మీరు చూసుకునే విధానం నన్ను మరింత ఆకర్షిస్తూంటుంది. కలలుగనే కన్నె పిల్లగా నేను మీవంటి వ్యక్తినే భర్తగా కోరుకుంటాను. ఒక్కొక్కప్పుడు నా వూహాలోకంలో మీరే నా భర్త. అలాంటి తలపు వచ్చినపుడు నేనెంతో పరవశించిపోతుంటాను.

నిన్న ఉదయం మీకు బాల్చీతో నీళ్ళు తెచ్చివ్వటం నేను చేసిన పెద్ద నేరం. పైకి ఆ పట్టింపు లేనట్లు వదిన కొంచెం పెద్దగా మాటాడ్డం మీకు వినిపించే వుంటుంది. కానీ రాత్రి అన్నయ్య వచ్చాక ఉన్నవి లేనివి కల్పించి చెప్పింది. తిరుగేముంది? దాంతో రౌద్రమూర్తి అయ్యాడు. అతడిలో కసి ఎక్కువయింది. గరిటె ఎర్రగా కాల్చాడు కుంపట్లో. వదిన నన్ను గట్టిగా పట్టుకొంది, అన్నయ్య నా తొడలమీద వాతలు పెటాడు పైకి ఎవరికీ కనిపించకుండా.

దాంతో నాకిక బ్రతుకు మీద పూర్తిగా విరక్తి కలిగింది. అయినా బ్రతికివుండి యీ






రాక్షస ప్రవృత్తుల మధ్య మసలుతూ నేనేం సాధించగలను? మా అన్నయ్యా వదినలు ఇలా చేశారని సిగ్గువిడచి ఎవరికి చెప్పుకొనేది? వీళ్ళను వదిలి మరెవరి పంచకు చేరేది?

నిన్న నా వింత గాధ చెప్పాలనే మీ యింటికి వచ్చాను. నన్ను మీ పంచకు చేర్చుకోరాదూ అని అడిగివేద్దామనుకున్నాను .. అప్పుడు మీరేదో రాసుకుంటున్నారు. ఏమిటీ పిచ్చి ఆలోచన అని మళ్ళీ నాలో నాకే అనిపించి వెనక్కు తిరిగి వెళ్ళిపోయాను. అయినా మీరు వివాహితులు. నావల్ల మీ పచ్చని సంసారం ఏమైపోతుందోనన్నదే నా వెనుకంజ.

మీరు కధరాసి ఏదో పత్రిక పోటీకి పంపాలనుకుంటున్నారుకదూ? నా కాధే రాసి పంపండి. ప్రయిజు తప్పకుండా వస్తుంది.

పెరటి బావిలో తేలియాడే అమృత నిర్జీవ ప్రతిమనే మీరిక చూస్తే ''

ఆ ఉత్తరం నన్ను వివశుడ్ని చేసింది. ఆ వెంటనే ఆశ్చర్యమూ కలిగింది.

నిజంగా అమృతది ఎంత దయనీయ గాధ! ప్రక్కవాటాలో వున్న మాకే ఈ సంగతులన్నీ తెలియవంటే! దీనికంతా ఆ రంగనాధం, అతడి భార్యలో వున్న చాతుర్యమే కారణం. పైగా అమృత చాలావరకు కష్టాలకు గురి కావడానికి, ఆఖరికి ఈ వేళ ఆత్మహత్య చేసుకోవడానికి కారణం—నేను, నా భార్యే?!

ఎంత దారుణం జరిగిపోయింది? మళ్ళీ ఆ లావణ్యమూర్తి అమృత కనిపించదు. కన్నీటి పర్యంతమై కడసారిగా ఆమెను చూసి రావటానికి వెళ్ళాను.

నిజంగా కన్నీరు నిండిన పన్నీరుబుడ్డి అమృత. ఆమె గుండె లోతులు సామాన్యంగా ఎవరికీ అంతుబట్టవు.

తన కథ రాసి పత్రిక పోటీకి పంపటం అమృత అభిమతం. ఆ ప్రకారమే ప్రయత్నించి ఆమె మీద నాకు గల గౌరవాన్ని రుజువు చేసుకోవటానికి ఉపక్రమించాను.